# బీజేపీది చిల్లర రాజకీయం

- మతతత్వ పార్టీని దరిదాపుల్లోకి రానివ్వొద్దు
- మాది చేతల ప్రభుత్వం.. బీజేపీది మాటల ప్రభుత్వం
- 6న నగరానికి మంత్రి కేటీఆర్
- రూ.900 కోట్లతో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- కుడా మైదానంలో బహిరంగ సభ
- విలేకరుల సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



సమావేశంలో మాట్లాడుతున్న చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 4 : దేశంలోనే ఎక్కడాలేని విధంగా సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని, మాది చేతల ప్రభుత్వమని బీజేపీది మాటల ప్రభుత్వమని చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. బుధవారం హనుమకొండలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ చిల్లర రాజకీయం చేస్తుందని, మోదీ తెలంగాణ ప్రజలని కించపరిచేలా విధంగా మాట్లాడున్నాడని అన్నారు. మేం గాంధీని పూజిస్తుంటే.. బీజేపీ వాళ్లు గాడ్సేని పూజిస్తున్నారని మండిపడ్డారు. మాకు బీజేపీతో పనిలేదు, ఎన్డీయేలో చేరాల్సిన అవసరం అసలే లేదన్నారు. మోదీకి తెలంగాణ ప్రజలపై ప్రేమ ఉంటే విభజన హామీలు ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు. కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఎందుకు ఇతర రాష్ట్రాలకు తరలించారన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీకి డిపాజిట్లు కూడా రావన్నారు. ఉన్న ఇద్దరు ఎమ్మెల్యేలు కూడా ఓడిపోతారన్నారు. ఈ నెల 6న ఉదయం 9 గంటలకు రాష్ట్ర ఐటీ మంత్రి కేటీఆర్ వరంగల్ నగరానికి వస్తున్నారన్నారు. రూ.900 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నట్లు చెప్పారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య కృషితోరజకుల కోసం రూ.4కోట్లతో మోడ్రన్ లాండ్రోమార్ట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెలంగాణలోనే మొదటి సారి ఏర్పాటు చేసిన దీన్ని మంత్రి ప్రారంభిస్తారని చెప్పారు. దీన్ని రజక సొసైటీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. భద్రకాళి బండ్‌పై సస్పెన్షన్ బ్రిడ్జి, మహిళలకు భరోసా కల్పిస్తున్న పోలీస్ భరోసా సెంటర్, వరంగల్ రీజినల్ లైబ్రరీలో డిజిటల్ లైబరీ, అలంకార్ సమీపంలోని మున్నూరుకాపు సంఘం భవన్ శంకుస్థాన, అలంకార్ జంక్షన్ అభివృద్ధి, హనుమకొండ బస్‌స్టేషన్‌ను ఆధునీకరించేందుకు రూ.70 కోట్లతో పనులకు శంకుస్థాపన, హనుమకొండలోని లష్కర్‌బజార్ ఇంగ్లిష్‌మీడియం ప్రైమరీ పాఠశాలలో సీఎం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని మంత్రి కేటీఆర్ ప్రారంభిస్తారని వివరించారు. హైదరాబాద్ తర్వాత అతిపెద్ద వరంగల్ నగరాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే విద్య, వైద్య, ఐటీ హబ్‌గా తీర్చిదిద్దినట్లు తెలిపారు. మడికొండలోని అనేక ఐటీ కంపెనీలు రాగా ఇంకా నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు హనుమకొండ బాలసముద్రంలోని స్కాంట్స్ అండ్ గైడ్స్ సమీపంలో ఐటీ టవర్‌కు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. రూ.26 కోట్లతో బంధం చెరువు, రూ.30 కోట్లతో నిట్ సమీపంలోని జంక్షన్ల అభివృద్ధి, వడ్డేపల్లి నుంచి గోపాల్‌పూర్ వంద ఫీట్ల రోడ్డు రూ.13కోట్లతో, రూ.7 కోట్లతో హనుమకొండలో ఆర్ అండ్ బీ గెస్ట్ పనులను మంత్రి ప్రారంభించనున్నట్లు చెప్పారు. పద్మాక్షీరోడ్డులో కేసీఆర్ భవన్ రూ.6 కోట్లతో, అలాగే, రూ.1 కోటితో లాండ్రోమార్ట్‌కు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. సాయంత్రం హనుమకొండలోని కుడా(హయగ్రీవాచారి) మైదానంలో కార్యకర్తలతో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు చీఫ్ విప్ తెలిపారు. మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ మంత్రి కేటీఆర్‌పై మోదీ వ్యాఖ్యలు సరికావన్నారు. దేశ ప్రజలంతా రాష్ట్రం వైపు చూస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ డిపాజిట్లు గల్లంతవుతాయన్నారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ఈ నెల 9న పరకాలకు మంత్రి కేటీఆర్ రానున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు చల్ల ధర్మారెడ్డి, ఎంఎల్సి బస్వరాజ్ సారయ్య, కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్, మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, పులి రజినీకాంత్ పాల్గొన్నారు.

**బహిరంగ సభను విజయవంతం చేయాలి**

కుడా గ్రౌండ్స్‌లో ఈ నెల 6న ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు ప్రతి డివిజన్ నుంచి బీఆర్‌ఎస్ శ్రేణులు భారీగా తరలిరావాలని చీఫ్ విప్ వినయ్ భాస్కర్ పిలుపునిచ్చారు. హనుమకొండలోని పార్టీ కార్యాలయంలో పశ్చిమ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కేటీఆర్ రానున్న నేపథ్యంలో 50 వేల మందితో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నగరంలో సుమారు రూ.900 కోట్ల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శంకుస్థాపన చేస్తారన్నారు. అనంతరం సాయంత్రం జరిగే భారీ బహిరంగ సభకు హాజరవుతారని తెలిపారు. ఆ సభను పార్టీ శ్రేణులంతా క్రమశిక్షణతో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, పార్టీ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్ గౌడ్, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, వివిధ విభాగాలకు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాలను ప్రజలు విశ్వసించరు

- అభివృద్ధిలో అందరూ భాగస్వాములవ్వాలి
- రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- బీఆర్‌ఎస్‌లో చేరిన ఉప సర్పంచ్ కందుకూరి రేణుక-యాకయ్య దంపతులతో పాటు పలువురు కార్యకర్తలు



బీఆర్‌ఎస్‌లో చేరిన పోశాల రాజును ఆహ్వానిస్తున్న మంత్రి ఎర్రబెల్లి

రాయపర్తి, అక్టోబర్ 4 : రాష్ట్రంలో క్రమక్రమంగా ఉనికిని కోల్పోతున్న ప్రతిపక్ష పార్టీల నాయకులను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం హనుమకొండలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ కందుకూరి రేణుక-యాకయ్య దంపతులు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి మంత్రి ఎర్రబెల్లి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అలాగే, మండలంలోని పెర్కవేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త పోషాల రాజు కూడా దయాకర్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. అనంతరం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మినహా ఏనాడు కన్పించని ప్రతిపక్ష పార్టీలను ప్రజలు నమ్మవద్దన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధనే అంతిమ లక్ష్యంగా అలుపెరుగని పోరాటాలు చేసిన సీఎం కేసీఆర్‌కే భవిష్యత్తులో రాష్ట్రంలో జరుగనున్న ఎన్నికల్లో మండల ప్రజలు అండగా నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నాయకుల మాటలు, గుప్పిస్తున్న డబ్బు సంచులకు ప్రజలు ఆశపడి ఓట్లు వేస్తే గోసలు పడకతప్పదని హెచ్చరించారు. నూతనంగా పార్టీలో చేరుతున్న కార్యకర్తలందరినీ సమాన స్థాయిలో ఆదరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు చిన్నాల తారాశ్రీ రాజబాబు, మండల శ్రీధర్, మహ్మద్ అన్వర్, కత్తి యాకయ్య, గుమ్మడిరాజుల శ్రీనివాస్, చెనబోయిన యాకయ్య, కత్తి సోమన్న, ఎల్లయ్య, మండల సమ్మయ్య, కత్తి వెంకన్న, ముప్పిడి సంజీవ, ముప్పిడి రమేష్, చిన్న సంజీవ, ఎదునూరి సారయ్య, చెనబోయిన సురేశ్‌చ మంగిశెట్టి రాజు, నిమ్మల రాజు పాల్గొన్నారు.

## చిన్నారి చేత గోరు ముద్ద..




తొర్రూరు : మంత్రి ఎర్రబెల్లి గుర్తూరులో తన కార్యక్రమాన్ని ముగించుకుని వెళ్తుండగా ప్రభుత్వ స్కూల్ విద్యార్థులను గమనించి వారితో ముచ్చటించారు. ఈ క్రమంలో దళిత విద్యార్థి మంగళంపల్లి తేజ్‌కుమార్ భోజనం తింటుండగా.. మంత్రి బువ్వ మంచిగున్నదా? అని అడిగా రు. అనంతరం విద్యార్థి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు ముద్దలు తినిపించారు.

# మన గ్రామాలు దేశానికే ఆదర్శం

- 'పల్లెప్రగతి'తో మారిన రూపురేఖలు
- అభివృద్ధిలో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిపారు
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయం
- వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్
- రూ.12.65 కోట్లతో పర్వతగిరి మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పర్వతగిరి, అక్టోబర్ 4 : పల్లె ప్రగతే దేశ ప్రగతి అని నమ్మిన ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల్లో గణనీయమైన అభివృద్ధిని తీసుకువచ్చి దేశానికే ఆదర్శంగా నిలిపారని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ తెలిపారు. బుధవారం మండలంలోని ఏనుగల్లు, మల్యాతండా, తూర్పు తండా, గుగులోతు తండాలో ఎమ్మెల్యే అరూరి రమేశ్‌తో కలిసి రూ.12.65కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ అభివృద్ధిలో తెలంగాణ పల్లెలు దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తున్నాయన్నారు. పల్లె ప్రగతితో గ్రామాల రూపు రేఖలు మారాయన్నారు. రాష్ట్రంలో దండుగలా ఉన్న వ్యవసాయాన్ని పండుగలా మార్చిన మహనీయుడు సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. తన స్వగ్రామమైన ఏనుగల్లు గ్రామాన్ని సీఎం కేసీఆర్ సహకారంతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలోని పెద్ద చెరువుకు ఎస్సారెస్పీ కెనాల్ నుంచి డైరెక్టుగా సాగు నీటి సరఫరా చేయడానికి, చెరువుకట్ట సుందరీకరణ, పంపింగ్ సిస్టం, కెనాల్ నిర్మాణానికి సుమారు రూ.10కోట్లు ప్రత్యేకంగా సీఎం కేసీఆర్ మంజూరు చేయడంపై కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే అరూరి రమేశ్ మూడో సారి లక్ష మెజార్టీ దాటేలా ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్యే అరూరి రమేశ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్నారన్నారు. అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు, తర్వాత జరిగిన అభివృద్ధి మన కళ్ల ముందు కనిపిస్తోందన్నారు. పని చేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలిచి ఆశీర్వదించాలని కోరారు. అనంతరం మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్‌కుమార్, అరూరి రమేశ్‌కు స్థానిక యాదవులు గొర్రె పిల్లను అందించి సత్కరించారు. కార్యక్రమంలో ప్రతిమ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ ప్రతీక్ రావు, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు బోయినపెల్లి దేవేందర్ రావు, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, జడ్పీటీసీ సింగ్ లాల్, ఎంపీపీ కమల, వైస్ ఎంపీపీ రాజేశ్వర్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నారాయణరావు, బాస్కర్‌రావు, సర్పంచ్‌లు విజయ, మోతీలాల్, సంధ్యారాణి, సుజాత, ఎంపీటీసీలు భాస్కర్, కోల మల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్లు గొర్రె దేవేందర్, మనోజ్‌కుమార్‌గౌడ్, యుగేంధర్‌రావు, చిన్నపాక శ్రీనివాస్, డాక్టర్ లింగమూర్తి, బాలరాజు, పార్టీ మండల అధ్యక్షుడు రంగు కుమార్‌గౌడ్, రైతు విభాగం అధ్యక్షులు బాల్లె వెంకటరాజు, గూడ నరేందర్‌వర్మ, బూర శ్యామ్, నర్సింగం, మాసాని వెంకట్ పాల్గొన్నారు. కాగా, కోలాటాలు, డప్పు చప్పుళ్లు, డీజే పాటలతో ఏనుగల్లు ప్రజలు బోయినపెల్లి వినోద్‌కుమార్‌కు స్వాగతం పలికారు. గజమాలతో సన్మానించారు.



నయీంనగర్ : పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్

**నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం**

మడికొండ : వర్ధన్నపేట నియోజకవర్గంఅభివృద్ధే తన లక్ష్యమని ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. గ్రేటర్ 44వ డివిజన్ పరిధి భట్టుపల్లి, కొత్తపల్లి, అమ్మవారిపేట, అల్లీపూర్, ఇందిరమ్మ కాలనీలలో రూ.4.67కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని విలీన గ్రామాలు, కాలనీల అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులు కేటాయిస్తున్నామన్నారు. మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల రైతు బంధు సమితి కోఆర్డినేటర్ కంకణాల సంపత్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

**ప్రతి కార్యకర్తను కాపాడుకుంటాం**

నయీంనగర్ : ప్రతి కార్యకర్తను బీఆర్‌ఎస్ పార్టీ కాపాడుకుంటుందని ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. హనుమకొండ ప్రశాంత్‌నగర్‌లోని ఆయన నివాస ఆవరణలో వర్ధన్నపేట మండలం ల్యాబర్తి, బొక్కలగూడెం గ్రామాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు వారికి పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రజా సంక్షేమ పాలనను అందిస్తున్న బీఆర్‌ఎస్ పార్టీలో చేరికలు కొనసాగుతున్నాయన్నారు. అందరు కలిసికట్టుగా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అన్నమనేని అప్పారావు, ఎంపీటీసీ ఉమాదేవి, మార్కెట్ డైరెక్టర్ రవీందర్‌రావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సూరారం నిరంజన్, ల్యాబర్తి ఉపసర్పంచ్ కళింగారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు గుడికందుల రాజు, చిక్కొండ యాకయ్య, బత్తిని రాజబాబు నాయకులు పాల్గొన్నారు.



మడికొండ : అభివృద్ధి పనులను శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే